నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం । 7 । ఏప్రిల్ । 2024 । పేజీలు : 8





## గుత్తి కోయ గుంపులలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



5 లో







# రాష్ట్ర సరిహద్దులలో భారీ ఎన్కౌంటర్



ముగ్గురు మావోయిస్టులు మృతి..!

ఎన్నికలకు ముందు సరిహద్దుల్లో పేలిన తూటాలు

జిల్లావ్యాప్తంగా రెడ్ అలర్ట్

ములుగు సూర్య ప్రతినిధి/ వెంకటాపురం నూగూరు, ఏప్రిల్ 6 (మేజర్ న్యూస్) : తెలంగాణ, చత్తీస్గడ్ సరిహద్దుల్లో భారీ ఎన్కౌంటర్ జరిగింది. ఈ ఎన్కౌంటర్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. పోలీసుల కథనం ప్రకారం తెలంగాణ-ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు అయిన ములుగు జిల్లా వెంకటాపురం మండలం అటవీ ప్రాంతంలో శనివారం ఉదయం పోలీసులు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టులు పెద్ద ఎత్తున విధ్వంసం సృష్టించడానికి తెలంగాణ-ఛత్తీస్గఢ్ సరిహద్దులో మావోయిస్టు సంచరిస్తున్నారని సమాచారం అందింది. టార్గెట్గా మారిన మిగతా 2లో..



## నెత్తుటి బాకీ తీర్చుకుంటాం..

బికెఏఎస్ఆర్ డివిజన్ కమిటీ ఆజాద్ పేరుతో మావోల లేక

2 లో

## నాపై కుట్రలు చేస్తున్నారు

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇరికించేందుకు కుట్ర

బీఆర్ఎస్ పార్టీని టిఆర్ఎస్గా మార్చే ఆలోచన

కడియం కావ్య చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయం

నాలుగు సార్లు ఓడిపోయిన కడియం నాపై విమర్శలు చేయడం పట్ల ఆగ్రహం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

2 లో





## సినిమా నిర్మాణంలోకి రావాలి

### తెలుగు సినీ నిర్మాత రాహుల్ యాదవ్

కాజిపేట, ఏప్రిల్ 06, సూర్య న్యూస్: విస్తృత ఎంపికలు ఉన్నందున సినిమా నిర్మాణంలోకి రావాలని తెలుగు సినీ నిర్మాత రాహుల్ యాదవ్ అ న్నారు. నిట్ లో నిర్వహిస్తున్న స్ప్రింగ్ స్ప్రీ రెండో రోజు శనివారం నిర్వహించిన ఈవెంట్లో తెలుగు సినీ నిర్మాత రాహుల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు పోషించే ముఖ్యమైన పాత్ర, వారు ఎదుర్కొంటున్న సవాళ్లపై మిగతా 2లో..

అక్రమ మొరం తవ్వకాలు చేపడితే

## కఠిన చర్యలు తప్పవు...!

చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్

సూర్య కథనానికి స్పందన



2 లో

## నాపై కుట్రలు చేస్తున్నారు

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 06, మేజర్ న్యూస్: నాపై కుట్రలు చేస్తున్నారని ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇరికించి జైలుకు పంపే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన రైతు దీక్షలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రైతుల కోసం మూడు సార్లు పోలీసులతో దెబ్బలు పడ్డ జైలుకు పోయిన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. పదవుల కోసం పార్టీలు మరినోడు, నాలుగు సార్లు చిత్తు చిత్తుగా ఓడిన కడియం శ్రీహరి నా మీద విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. నా నలభై ఏళ్ల రాజ కీయ అనుభవంతో చెప్పుతున్న కడియం కావ్య ఎంపి ఎన్నికల్లో చిత్తు చిత్తు గా ఓడిపోవడం ఖాయమని పేర్కొన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయమయ్యాయి.

## సినిమా నిర్మాణంలోకి రావాలి

మొదటి పేజీ తరువాయి..

మాట్లాడారు. తను సాధారణంగా స్క్రిప్ట్‌లను చదవడానికి సమయాన్ని వెచ్చిస్తానని చెప్పారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన తరువాత యూపిఎస్సీకి కూడా ప్రిపేర్ అయ్యారు. విస్తృత ఎంపికలు ఉన్నందున సినిమా నిర్మాణంలోకి రావాలని యువతకు సూచించారు. అనంతరం తెలుగు చిత్ర దర్శకుడు విద్యాధర్ కగిత తన బృందంతో కలిసి ప్రేక్షకులతో ముచ్చటించారు. సినిమా మేకింగ్ గురించి, గామి తీస్తున్నప్పుడు ఎదురైన సవాళ్ల గురించి చెప్పారు. అనంతరం విద్యార్థులు డైరెక్టర్‌తో మాట్లాడారు. సాయంత్రం అల్యూర్, ఫ్యాషన్ షో నిర్వహించారు. నకాష్ అజీజ్ , ప్రసిద్ధ నేపథ్య గాయకుడు కొన్ని హిట్ ట్యూన్ లను ప్రదర్శించారు. లోహార్ ది బ్లాక్స్మిత్ అనే ప్రముఖ బ్యాండ్ కూడా ప్రోషోల సయమంలో ప్రదర్శించారు.

## అక్రమ మొరం తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు...!

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): అక్రమ మొరం తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ అన్నారు. శనివారం సూర్య దినపత్రికలో జోరుగా కొనసాగుతున్న మొరం దందా..! అని వచ్చిన కథనానికి ఆయన వెంటనే స్పందించారు. శనివారం చెన్నారావుపేట మండలంలో ఉన్న జెసిబి ఓనర్ లను పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. గ్రామాలలో జెసిబిలతో అక్రమంగా మొరం, మట్టి తవ్వకాలను చేపడితే శాఖా పరమైన చర్యలు తీసుకుం టామన్నారు. చట్టపరంగా రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకొని దాని ప్రకారం పని చేసుకోవాలన్నారు. ఇష్టారాజ్యంగా పగలు, రాత్రి తేడా లేకుండా అక్రమ మట్టి, మొరం దందాను కొనసాగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటా

### పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



పరకాల, ఏప్రిల్ 06, సూర్య న్యూస్: అధైర్య పడవద్దు అండగా ఉంటామని పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి అన్నారు. శనివారం పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి చెం దిన రాసమల్ల ఐలయ్య అనారోగ్యంతో మృతి చెందగా కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మలక్కపేట బూత్ అధ్యక్షులు రామకృష్ణ, సుమన్, రాసమల్ల కృష్ణ, సిద్దు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సరిహద్దులలో భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి..

కొందరు సర్పంచ్లు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకుల హత్యలకు ప్లాన్ వేసినట్లు తెలిసింది. రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన కర్రిగుట్టల వద్ద సాయుధ మావోయిస్టులు సంచరిస్తున్నారనే పక్కా సమాచారంతో తెలంగాణ గ్రేహౌండ్స్, ఛత్తీస్గఢ్ పోలీస్, సీఆర్పీఎఫ్ బలగాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. శనివారం ఉదయం కర్రిగుట్టల వద్ద పోలీస్ బలగాలకు మావో యిస్టులు ఎదురుపడటంతో వాళ్లు వెంటనే పోలీసులపై కాల్పులకు దిగారు. ప్రతిగా పోలీసులు ఎదురు కాల్పులు జరపగా ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు బీజాపూర్ ఎస్పి జితేంద్ర యాదవ్ తెలిపారు. పక్కా సమాచారంతోనే మావోయిస్టుల కోసం రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో కూంబింగ్ జరుగుతోందని ఎస్పీ ప్రకటించారు. ఎన్కౌంటర్ నుంచి తప్పించుకున్న మావోయిస్టుల కోసం ఇంకా కూంబింగ్ సాగుతోందన్నారు. ఈ ఎన్కౌంటర్లో పోలీసులు మావోలకు సంబంధించిన ఆయుధాలను, విప్లవ సాహిత్యాన్ని, పలు రకాల సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. కాగా ఈ ఎన్కౌంటర్ సంఘటనతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు శనివారం ఉదయం నుండి భారీగా తనిఖీలు జిల్లా వ్యాప్తంగా



నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఎన్కౌంటర్ తో ఒక్కసారి ఏజెన్సీ గ్రామాలు ఉలిక్కిపడ్డాం.

# నెత్తుటి బాకీ తీర్చుకుంటాం

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 6 (మేజర్ న్యూస్): తెలంగాణ, ఛత్తీస్గడ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్కౌంటర్ పై భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ లేఖ ద్వారా మావోయిస్టులు స్పందించారు. ములుగు ఎస్పీ కనుసన్నలలోనే ఎన్కౌంటర్ జరిగిందని, నెత్తుటి బాకీ తీర్చుకుంటామంటూ లేఖలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో భద్రాద్రి కొత్తగూడెం అల్లూరు సీతారామరాజు డివిజన్ కమిటీ ఆజాద్ పేరున కరపత్రం చెక్కర్లు కొడుతుంది. ఈ లేఖ సారాంశం పూజా కాంకేర్ మృతులకు లాల్ సలాం తెలుపుతూ ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో ములుగు జిల్లా ఎస్పీ పథకం రచించి ఎన్ కౌంటర్ కు పాల్పడ్డారంటూ పేర్కొన్నారు. బూటకపు ఎ న్కౌంటర్లకు కాంగ్రెస్సే బాధ్యత వహించాలని హెచ్చరించారు. పాలించే వాళ్లంతా ఒకే గూటి పక్షుల రాజ్య హింసలో ఒకరిని మించిన వారు ఇంకొకరుగా కార్పొరేట్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ సోషల్ మీడియా వేదికగా ఆజాద్ పేరిట మావోయిస్టులు లేక విడుదల చేశారు. ఏ పార్టీ అధికా రంలో ఉన్న రాజ్య స్వభావం మారడం లేదని, ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టులపై అటు తెలంగాణ ఇటు చతిస్గడ్, మహారాష్ట్ర పోలీసులు రాజ్య హింసకు తెగబడుతున్నారు. కార్పొరేట్ కంపెనీల అడుగులకు మడుగులు తేలవారు పనిచేస్తున్నారు. ఈ హింసలో పార్టీలకు ఎలాంటి భిన్నభిప్రాయం లేదు బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ అన్ని పార్టీలది ఒకే వ్యూహం. ఒకటే దారి మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఎన్నికల్లో ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకున్న పాలించే విధానంలో ఎలాంటి మార్పు లేదు. ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న విలువైన ఖనిజాలు వనరులు పెద్ద పెద్ద కంపెనీలకు సామ్రాజ్యవాద తొత్తులకు గుండు గుత్తగా తాకట్టు పెట్టే క్రమంలో అక్కడ ఉన్న ఆదివాసి ఉద్యమాలను రాక్షసంగా అణగదొక్కు తున్నారు దొండకారణ్యం అంతా పోలీస్ క్యాంపు లతో నింపుతున్నారు. ఒకప క్క డ్రోన్లు హెలికాప్టర్లతో ఆకాశమార్గం గుండా దాడులు చేస్తున్నారు. ఇటీవల కాలంలో మహారాష్ట్ర సరిహద్దుల్లో ముగ్గురు కామ్రేడ్స్ పై విష ప్రయోగం చేసి పట్టుకొని అతి కిరాతకంగా హింసించి ఎన్కౌంటర్ కదలల్లారు ఈరోజు బీజాపూర్ జిల్లా హోసూర్ బ్లాక్ పూజారి కాంకేర్ తెలంగాణ గ్రేహౌండ్స్ స్పెషల్ పార్టీ కోబ్రా పోలీసులకి మావోయిస్టులకు మధ్య జరిగిన భయంకర యుద్ధం లో మా కామ్రేడ్స్ ముగ్గురు అమరులయ్యారు. తెలంగాణ ఎఫ్ జెడ్పి సభ్యులు కామ్రేడ్ సాగర్ తో పాటు కామ్రేడ్ మనీ రామ్ ( ఏ సీఎం) మరో కామ్రేడ్ ముగ్గురు అమరులయ్యారు. వారికి మావోయిస్టు పార్టీ ఎర్రెర్ర విప్లవ జోహార్లు అర్పిస్తుంది. వారి పోరాటపటి మను కొనియాడు తూ వారికి లాలు సలాం లు తెలుపుతుంది. వారి ఎన్కౌంటర్కు కారకులైన ములుగు ఎస్పీ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తెలం గాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పరిపాలించిన కేసీఆర్ మావోయిస్టు ఎజెండాని తమ ఎజెండా అని అధికారం చేపట్టాక మావోయిస్టు నిర్మూలిం చడానికి ఒక నియంతగా వ్యవహరించాడు అదే తరహాలో ఇప్పుడు అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రజాస్వామ్యా న్ని ప్రజల హక్కులను పరిరక్షిస్తానని ప్రజల సంక్షేమం కోసం చెప్పి మావోయిస్టు పార్టీపై తన పోలీస్ బలగాలతో దాడులు చేయిస్తూ పాలించే వాళ్లంతా ఒకే గూటిపక్షులని రాజహింసలో ఒకరిని మించిన వారు ఇంకొకరు అన్నట్లు కార్పోరేట్ ఏజెంట్లేనని రుజువు చేసుకున్నాడు ఎన్కౌంటర్లకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే దేశ ప్రగతి సాధ్యం

### చలో తుక్కుగూడ జనజాతర సభకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

పరకాల, ఏప్రిల్ 06, సూర్య న్యూస్: కాంగ్రెస్ పార్టీ తోనే దేశ ప్రగతి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల మండల, పట్టణ






కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్‌లు , మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణలు అన్నారు. శనివారం జనజాతర కు వెళ్లే బస్సులకు వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సభకు హాజరై ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రుక్కమ్మ కుంట చెరువులో సభ్యత్వం కలిగిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులను తొలగించాలి

**చెరువు సొసైటీలో అర్హత కలిగిన వారికి సభ్యత్వం కల్పించాలి**


**అక్రమంగా ఇంటింటికి 1000 రూపాయలు వసూలు చేసిన గ్రామ పెద్దలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**అధికారులకు ముడుపులు ఇవ్వాలని లక్ష 35,000 కాజేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**డబ్బులు తీసుకొని చెరువు పరిధి ఎక్కువ ఉన్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించిన ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్ ని సస్పెండ్ చేయాలి**

**బయ్యారం జగ్నాతండా గ్రామస్తులు**

బయ్యారం ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం వెంకట్రాపురం గ్రామ పరిధిలో జగ్నాతండా గ్రామ శివారులో ఉన్న రుక్కమ్మ కుంట అలియాస్ పాముకుంట చెరువును కొంతమంది జగ్నతండా గ్రామ పెద్దలు, ఉద్యోగస్తుల కుటుంబ పెద్దలు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మరియు వారి పేరు మీద చాపల చెరువు సొసైటీని ఏర్పాటు చేసుకుందామని ఒక దురుద్దేశంతో చిన్న పెద్ద, బీద బిక్కి అనే తేడా లేకుండా ప్రతి ఇంటికి ఒక వెయ్యి రూపాయల చొప్పున వసూళ్లు చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాదు చెరువు సొసైటీ ఏర్పాటు చేయాలంటే కనీసం ముప్పై నుండి నలభై ఎకరాలు భూమి విస్తరణం గల చెరువు ఉండాలని ప్రస్తుతం రుక్కమ్మకుంట చెరువు సర్వేనెంబర్ 1396 లో 9 ఎకరాల 10 గుంటలు మాత్రమే ఉందని ఆ చెరువు పరిధితో సొసైటీ ఏర్పాటు చేయడం కుదరదని భావించినా ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్ జగ్నా తండా గ్రామ పెద్దలతో కుమ్మక్కై అక్షరాల లక్ష ముప్పై ఐదు వేల రూపాయలు తీసుకోని తొమ్మిది ఎకరాల పది గుంటలున్న రుక్కమ్మ కుంట చెరువును 30 ఎకరాలు ఉన్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించి మత్స్యశాఖ జిల్లా అధికారులకు పంపించారని గ్రామస్తులు తెలియజేశారు. అంతేకాదు ఏ ఈ శ్రీకాంత్ రుక్కమ్మ చెరువు కుంట పై పంపించిన తప్పుడు పత్రాలను ఆసరాగా చేసుకొని కొంతమంది డబ్బున్న గ్రామ పెద్దలు, ప్రభుత్వ ఉద్యోగస్తుల కుటుంబాలకు చెందిన పెద్దలు కేవలం పదిహేను మందితోనే సొసైటీ ఏర్పాటు చేసుకున్నారని, చేపల చెరువులపై ఆధారపడి చేపల అమ్ముకుంటూ జీవనం చేసుకునే వారికి సభ్యత్వం ఇవ్వకుండా అధికారా న్ని అడ్డం పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. అంతేకాదు ఇలా అయితే వెయ్యి రూపాయలు ఎందుకు వసూలు చేశారని..? ఇదేం పద్ధతిని గ్రామస్తులు ప్రశ్నించినగా మీకు చెప్పాల్సిన అవసరం లేదని, మా పేరు మీదనే చేపల చెరువు చేయించుకుంటామని, నాకు నచ్చితే మీకు చేపలు ఇస్తామని, లేకపోతే లేదని మీ దిక్కున చోట చెప్పుకొండని గ్రామస్తులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఇదిలా ఉండగా మత్స్యశాఖ నియమ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు చెందినవారు చేపల చెరువు సొసైటీలో సభ్యత్వం ఇవ్వకూడదు కానీ నిబంధనలు ఉల్లంఘిస్తూ జగ్నాతండా రుక్కమ్మకుంట చెరువు సొసైటీలో అధికంగా ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకే సభ్యత్వం ఇచ్చారని వెంటనే వారిని గుర్తించి సొసైటీ నుండి తొలగించి అర్హులైన వారికి సభ్యత్వం ఇవ్వాలని కోరారు. అలాగే రుక్కమ్మకుంట చెరువు విస్తీర్ణ పరిధి ఉన్న దానికంటే ఎక్కువ ఉన్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించిన ఇరిగేషన్ ఏ ఈ శ్రీకాంత్ పై మరియు బీద బిక్కి అనే తేడా లేకుండా అక్రమంగా ఇంటింటికి వెయ్యి రూపాయలు వసూలు చేసిన గ్రామ పెద్దలపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏ ఈ శ్రీకాంత్ ని వివరణ కోరగా నేను భోజనం చేయడానికి మహబూబాబాద్ వెళ్లాను ప్రస్తుతం కొంచెం బిజీలో ఉన్నాను. ఆ





రుక్కమ్మ గుంట చెరువు విస్తీర్ణానికి సంబంధించి ఇచ్చిన రిపోర్టు కూడా వేరే టెన్షన్ లో ఉండి తొమ్మిది ఎకరాల పది గుంటల చెరువును 30 ఎకరాలు ఉన్నట్లు మత్స్య శాఖ జిల్లా అధికారులకు రిపోర్ట్ ఇచ్చానంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.



# ఉపాధి కూలీలకు వందరోజుల పని దినాలు కల్పించాలి

**పని దినాలు కల్పించకపోతే చర్యలు తప్పవు**

**కలెక్టర్ భవేష్ మిశ్రా**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 06 మేజర్ న్యూస్:కూలీలకు ఉపాధి హామీ పథకం పనులు కల్పించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు . శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి ఉపాధి హామీ పథకం పనులు కల్పనపై ఎంపిడివోలు, ఎంపీవోలు, టిసిలు, టిఏలు, ఫీల్ అసిస్టెంట్ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధి హామీ పథకం పనులకు హాజరవుతున్న కూలీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా 100 రోజులు పని దినాలు కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 200 మంది కూలీలకు తగ్గకుండా పనులు కల్పించి 300 రూపాయలు వేతనం చెల్లించు విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పనులు కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన





చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఉపాది హామీ పథకం పనులు జరిగే స్థలాల వద్ద కూలీలకు త్రాగునీరు, నీడ కొరకు షేడ్ నెట్స్, ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ఉదయం 6 నుండి 11 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు వాతావరణం చల్లగా ఉన్నప్పుడు పనులు చేపట్టాలని తెలిపారు. కూలీలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. కూలి పెరుగుదలకు చేపట్టాల్సిన అంశాలను ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ భవాని శంకర్ ప్రసాద్, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ, అదనపు డిఆర్డీఓ, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఎంలు టిఏలు, టిసిలు, ఫీల్ అసిస్టెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు పై రాజకీయ పార్టీలు స్పష్టతనివ్వాలి



మరిపెడ,ఏప్రిల్ 06,మేజర్ న్యూస్(సూర్య):పాత పెన్షన్ పునరుద్ధరణ పై మేనిఫెస్టోలో చేర్చాలి- తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ దేశ వ్యాప్తంగా ఉన్న జాతీయ, ప్రాంతీయ, రాజకీయ పార్టీలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు పై స్పష్టమైన హామీ ఇచ్చి పాత పెన్షన్ స్కీం( ఓ పి ఎస్) పునరుద్ధరణ పై మేనిఫెస్టోలో చేర్చాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.అన్ని రాజకీయ పార్టీలు సిపిఎస్ రద్దు-పాత పెన్షన్ పునరుద్ధరణ అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో కోరారు.పాత పెన్షన్ విధానం కోసం దేశంలో ఉన్న 84 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ ,ఉపాధ్యాయులు తెలంగాణలో 2.30 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలు వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు సరైన విధంగా చేర్చి వారికి లబ్ధిచేకూరేలా చేసేది ఉద్యోగులే అని అన్నారు.2004 తర్వాత ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ వ్యతిరేకిస్తున్న సిపిఎస్ విధానాన్ని ప్రభుత్వాలు ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు 10 లక్షల కోట్ల ఉద్యోగుల ప్రభుత్వ గ్రాంట్ షేర్ మార్కెట్లో పెట్టుబడులుగా వెళ్లాలని వివరించారు.84 లక్షల కుటుంబాలకు సామాజిక కార్పించారని పియఫ్ఆర్డీఏ చట్టం నుంచి ప్రభుత్వ ఉద్యోగులను మినహాయించాలని డిమాండ్ చేశారు.రాజకీయ పార్టీలు ఈ చట్టంపై నిర్ణయం తీసుకొని మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించాలని కోరారు.



**టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో పాల్గొన్న మండల బిజెపి అధ్యక్షులు గాడి చెర్ల రాజశేఖర్**



ఏటూరునాగారం ఏప్రిల్ 6మేజర్ న్యూస్ సూర్య: భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఎటూర్ నాగారం మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శనివారం రోజున టిఫిన్ బైఠక్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు గాడి చర్ల రాజశేఖర్ హాజరై ముందుగా వై జంక్షన్ వద్ద బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని భారతదేశం అంతట కూడా ప్రజలందరూ కోరుకుంటు న్నారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా దాదాపు 14 ఎంపీ స్థానాలు గెలుచుకుంటుందని అన్నారు. మహబూబాద్ పార్లమెంటు అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారామ నాయక్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి పాషా.ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం. మండల ప్రధాన కార్యదర్శి గద్దల ప్రణయ్. గద్దల హరిబాబు కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎలుక పెల్లి శ్రీను మండల ఉపాధ్యక్షుడు యానాల చంద్రారెడ్డి.నరాల రవి మరియు మండల మహిళా అధ్యక్షురాలు పలక గంగ రజిని పాల్గొన్నారు.

## ఈ నెల 11, 12 తేదీల్లో రాష్ట్ర స్థాయి గిరిజన సదస్సు

### వాల్ పోస్టర్ ఆవిష్కరించిన బాడిశ నాగ రమేష్



మంగపేట, ఏప్రిల్ 6, సూర్య(మేజర్ న్యూస్):ఈ నెల 11, 12 తేదీల్లో రాష్ట్ర స్థాయి గిరిజన విద్యార్థుల సదస్సు ఏర్పాటు చేయనున్నట్టు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం శ్రీ రామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిష నాగ రమేష్ దీనికి సంబంధించిన వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. అనంతరం నాగ రమేష్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి గిరిజన సదస్సు ఏటూర్ నాగారం లో పెట్టడం చాలా ఆనందకరం అన్నారు. ఈ సదస్సులో గిరిజన విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణ మరియు తదితర వాటి గురించి చర్చించనున్నట్టు తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తెలియని నాయకుడు రేవంత్ రెడ్డి




**మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**

**రైతుల పక్షాన పోరాడేదిబిఆర్ఎస్ ప్రభుత్వం**

**మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్**

నెల్లికుదురుఏప్రిల్ 6 మేజర్ న్యూస్(సూర్య) : ప్రజల కష్టాలు తెలియని ఒక దుర్మార్గపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనిమాజీ శిశు సంక్షేమ శాఖ మంత్రిస త్యవతి రాథోడ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి అధ్యక్షతనజరిగిన రైతు దీక్ష సమావేశంలోఅధికార ప్రభుత్వం ద్వారా రైతులకు ఏర్పడినఅన్యాయానికి వ్యతిరేకంగారాష్ట్రవ్యాప్తంగాబిఆర్ఎస్ పిలుపు మేరకురైతు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూగత ప్రభుత్వంలోయాసంగి పంటలు పూర్తయి తిరిగి నారు పోసుకునేవారినిప్రభుత్వం రాకముందు13 హామీలతో ప్రజల వద్దకు వెళ్లిప్రభుత్వం ఏర్పడినాకరైతులను పట్టించుకోకుండా రైతుబంధు వేయకుండా,పంటలకు ఇబ్బంది అయ్యేలా నీటినిఏడవకుండా ప్రజలను మోసంచేస్తున్నారని అన్నారు.పండించిన పంటకు 500 బోనస్ చొప్పున ప్రకటిస్తామనిఇచ్చిన వాగ్దానాన్నిమరచిసమయాన్ని వెల్లబు చ్చుతున్నారని అన్నారు.అంతకుమునుపు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మా ట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడక ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరిచి ,రైతులను ఆదుకుని రైతు హత్యలను నివారించాలని,అన్నారు.ఇచ్చిన హామీలు నెరవేర్చకుండాఎంపీ ఎన్నికలలో ఓట్లు అడగడం భావ్యం కాదని,దీనికి ప్రజలే సరైన బుద్ధి చెప్తారని అన్నారు.పనిచేయని ప్రభుత్వాన్నినమ్ముకుంటే కార్యకర్తలు నష్టపోతారని,రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమే కాబట్టిటిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు అందరూ కలిసికట్టుగాప్రజలకు అందుబాటులో ఉంటూప్రజల కష్టాలను తీర్చేలా అండగా నిలుద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి,జడ్పీటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీ వెన్నాకుల వాణి,పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న,పార్టీ ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, నాయకులు వీరవల్లి యాదగిరిరెడ్డి,బోళ్ళ మురళి,మంద అశోక్,కొ మ్ము అనిల్, హెచ్ అశ్విన్,ఎడ్ల మహేష్,యాద రాజుతదితరులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం తొర్రూర్‌లో

## జెండా ఆవిష్కరణలో పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ శ్రీమాన్



**తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్**

తొర్రూర్ ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ (సూర్య):భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా జరుపుకున్నారు. బిజెపి తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్యఅతిథిగా హాజరై బిజెపి జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి లాల్ కృష్ణ అద్వానీ గార్ల నాయకత్వంలో 1980లో ఏప్రిల్ 6న బి.జె.పి. ఆవిర్భావం జరిగింది అని తక్కువ సమయంలో దేశంలోని అన్ని ప్రాంతాల కు విస్తరించి నేడు 14 కోట్ల మంది సభ్యులతో ప్రపంచంలో అతిపెద్ద వాటిగా బిజెపి ఎదిగింది అని తెలిపారు మిత్రపక్షలతో కలిపి దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని 33 మంది పార్లమెంట్ సభ్యులు మిత్ర పక్షానతో కలిపి 343 మంది ఎంపీలతో నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో కేంద్రంలో బిజెపి అధికారంలో కొనసాగుతుంది అని తెలిపినారు. ఇప్పటికే వరుసగా రెండు పర్యాయాలు విజయవంతంగా పూర్తి చేసి ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రాబోతుందని తెలిపారు .దేశం ఫస్ట్ పార్టీ నెక్స్ట్ అంటూ దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపి అని తెలిపారు సబ్కా వికాస్ అనే నినాదంతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పాటి బిజెపి అని తెలిపారు .వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీ గారికి కానుకగా అందించేందుకు బిజెపి శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు .అనంతరం జాతీయ పార్టీ పిలుపుమేరకు బూత్ కమిటీ సభ్యులు అధ్యక్షులు రాష్ట్ర జిల్లా మండల శక్తి కేంద్రం ఇన్చార్జిలు మండలంలోని వివిధ మోర్చాల బాధ్యులు అందరూ కలిసి టిఫిన్ బైటక్. లో పాల్గొని భూత్. వారీగా సమీక్ష ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర జిల్లా మండల శక్తి కేంద్ర ఇన్చార్జులు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు .కిన్నెర ..యాదగిరి, మంగళపల్లి .యాకయ్య, గడల. శేఖర్ ,గట్ల. భరత్ ,కాగు. నవీన్, గంధం. రాజు ,సిహెచ్ .విజయ్ కుమార్ ,శ్రీనివాస్ చారి,, ఉప్పు శెట్టి .సంతోష్, శీలం. శ్రీనాథ్, నడిగడ్డ. సందీప్, శ్రీనివాస్, కుమ్మరి కుంట్ల. శివ ,హరీష్, విష్ణువర్ధన చారి, రాజకుమార్, శివ సాయి ,తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి కోయ గుంపులలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**గిరిజనులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి**

**గుండెంగవాయి గుత్తి కోయ గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారులు**





ఏటూరునాగారం ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లాలోని గుత్తి కోయ గుంపులలో గిరిజనులకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, గిరిజనులు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శనివారం ఏటూరు నాగారం మండలంలోని గుండెంగ వాయి గుత్తి కోయ గుంపులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏటూర్ నాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఎండ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని , పనులకు వెళ్ళే సమయంలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గుంపు ప్రాంతాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు ఎక్కువగా వినియోగించే చెలిమే త్రాగు నీటిని పరీక్షించారు , నీరు స్వచ్ఛమైనప్పటికీ ఆరోగ్య దృష్ట్యా వేడి చేసి చల్లార్చిన నీటిని సేవించాలని సూచించారు.గర్భిణీ స్త్రీలు తమ వివరాలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని, సంబంధిత ఏఎన్ఎం ఆశా వర్కర్స్ సహాయంతో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని , ప్రసవ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సొంత వైద్యం చేయడం తల్లి బిడ్డకు ప్రమాదమని సూచించారు.గిరిజనుల ఆరోగ్యం విషయంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని తమ పరిధిలోని గుంపు ప్రాంతాలను నిరంతరం ఆశ వర్కర్స్ , ఏఎన్ఎం లు నిరంతరం పర్యవేక్షించాలని , ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించడంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.అనంతరం గిరిజనుల జీవన విధానం, వారి యొక్క దినచర్య, వేసవికాలంలో అటవీ ప్రాంతంలో లభ్యమయ్యే ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు.గిరిజనులకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అలెం అప్పయ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. 100 మందికి వివిధ ఆరోగ్య పరీక్షలు , 25 మందికి మలేరియా , 15 షుగర్ పరీక్షలు చేసామని, గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ వెంకటసతీష్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుభాష్, ఏఈ మోహన్, గ్రిడ్ అధికారి సంధ్యారాణి , రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమలత, ఇద్దరు పోలింగ్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ కమల, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏటూర్ నాగారం ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర చట్టం చేయాలి



పర్వతగిరి (ఏప్రిల్ 6) సూర్యా న్యూస్: రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి బాబు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి డిమాండ్ చేశారు.కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఇసంపల్లి బాబు రైలు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొరబైన కుమార్ స్వామి గార్లు ఆవేదన వెలిబుచ్చారు ప్రభుత్వం ఈ మధ్యలో ప్రకటించిన గిట్టుబాటు ధరలు ఏమాత్రం రైతులకు గిట్టుబాటుగా లేవని వాటిని వెంటనే పునాసమీక్షించి పత్తికి కింటాలుకు 13 వేల రూపాయలు, వరికి క్వింటాలకు 4000 రూపాయలు, మొక్కజొన్నకు క్వింటాల్కు మూడు వేల రూపాయలు ధరలు నిర్ణయించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. శనివారం రోజు పర్వతగిరి మండల కేంద్రంలో బానోతు మోహన్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడినారు. రైతాంగము ప్రభుత్వ విధానాలను ప్రతిఘటిస్తూ గిట్టుబాటు ధర చట్టం కోసం చేస్తున్న పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం అణచివేయడం కోసం చూడడము దారుణం అన్నారు వ్యవసాయానికి నష్టం చేకూర్చే విద్యుత్ సవరణ బిల్లును వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారూ కౌలు రైతులు కష్టపడి పనిచేస్తున్నప్పటికీ వారిని ప్రభుత్వం గుర్తించకపోవడం దారుణం అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వము కౌలు రైతులకు ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు రైతు భరోసా పంట రుణాల సౌకర్యం కల్పించాలని కోరారు. కల్తీ విత్తనాలతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని కల్తీ విత్తనాలను నివారించడం కోసం విత్తన చట్టాన్ని వెంటనే తీసుకురావాలని సరసమైన ధరలకు విత్తనాలు రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాదాసి యాకోబు జంగం మల్లికార్జున లావుడియా కిషన్ కొల్లూరి రవి నునావత్ బాలు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ కాంగ్రెస్ సభకు జన జాతరగా పాలకుర్తి కాంగ్రెస్ శ్రేణులు

**ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు**

**రాయపర్తి లో జెండా ఊపి ప్రారంభించిన**

**తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యానాయక్**

**మండల పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి .రవీందర్ రెడ్డి**




తొర్రూర్ ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆమ్యా నాయక్ రాయపర్తి మండలంలో. మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి తో కలిసి హైదరాబాద్ తుక్కుగూడ లో జరిగే బహిరంగ సభకు రాయపర్తి మండలం నుండి భారీ ఎత్తున తరలి వెళ్లారు. సభ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనుంది. కాంగ్రెస్ పార్టీ దిగ్గజాలు మల్లికార్జున కార్గే రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అతిథులుగా విచ్చేయుచున్న ఈ సభకు పాలకుర్తి నియోజకవర్గం నుంచి అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను తరలిస్తు న్నామని తొరూరు లో ఎమ్మెల్యే మామిడాల. యశస్వి రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల .ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.

# ముమ్మరంగా పోలీసుల తనిఖీలు



గణపురం ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య:పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మండల వ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. గణపురం ఎస్ఐ మచ్చా సాంబమూర్తి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల నియమావళి లో భాగంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులను విచారించి వదిలి వేస్తున్నారు. పార్లమెంటు ఎన్నికలు పూర్తయ్యేంతవరకు తనిఖీలు కొనసాగుతాయని ఎస్ఐ సాంబమూర్తి ఈ సందర్భంగా తెలిపారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కాటారం, ఏప్రిల్ 6, మేజర్ సూర్య న్యూస్: భారతీయ జనతా పార్టీ అవ్యపవ దినోత్సవ వేడుకలను కాటారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షుడు బండం మల్లారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఏ ఉద్దేశంతో పార్టీని స్థాపించారు ఆయన ఆశయాలకు అనుగుణంగానే నేడు భారత ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు తీసుకెళుతున్నట్లు పేర్కొన్నారు. దేశం కోసం ధర్మం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని మోదీ కృషి చేస్తున్నట్లు వివరించారు.ప్రతీ కార్యకర్త క్షేత్రస్థాయిలో గ్రామాలకు వెళ్లి బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం తిరుపతి, సెన్సార్ బోర్డ్ మెంబర్ గంట అంకయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాజమౌళి, శ్రీశైలం, మంత్రి సునీల్, రవికుమార్, ఆత్మకూరి రమేష్, మల్లారెడ్డి, బాపు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు





### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### అశోకనగర్‌లో క్షేత్ర స్థాయిలో

### నీటి సరఫరా తీరును పరిశీలించిన కలెక్టర్

ఖానాపూర్, 6 ఏప్రిల్ సూర్య న్యూస్ : వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఖానాపూర్ మండల పరిధిలోని అశోకనగర్ లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా వ్యవస్థను జిల్లా పంచాయతీ అధికారి కల్పన, మండల ప్రత్యేక అధికారి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, లతో కలిసి పరిశీలించారు. గ్రామాల్లో చివరి ఇంటి వరకు త్రాగునీటి సరఫరా క్రమం తప్పకుండా జరగాలన్నారు. గ్రామంలో ప్రజలను నీటిసరఫరా తీరును అడగగా సంతృప్తి వ్యక్తం చేశారు. బోర్వెల్స్, చేతి పంపుల పనితీరుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ మిషన్ భగీరథ తాగునీటి సరఫరా అనివార్య కారణాల వలన నిలిచిపోతే ప్రత్యామ్నాయంగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మరమ్మతులకు గురైన బోర్లు, చేతి పంపులను వెంటనే బాగుచేయించాలని సూచించారు. సర్పంచులు లేనందున ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు సందర్శించి తాగునీటి ఎద్దడి రాకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ఓవర్హెడ్ ట్యాంకులను, బోర్లను పరిశీలించి నీరు ప్రజలకు తగినంతగా సరఫరా చేస్తున్నారా అని కార్యదర్శులను అడిగితెలుసుకున్నారు.కలెక్టర్ వెంట డిఈఓ వాసంతి, డీపీవో కల్పనా, ఎంపీడీఓ ఈగాల భారతి , తహసీల్దార్, కిరణ్ కుమార్ ఎంపీఓ రవి,ఏపీఓ సుధాకర్ గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



## చదువు ఒక్కటే పేదల జీవితాన్ని మార్చే ఆయుధం

ఏటూరునాగారం. ఏప్రిల్.6. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండలం కేంద్రంలోని కొండాయి గ్రామం లోని ఎంపీపీ ఎస్. పాఠశాలలో శనివారం రోజున సాఫ్ట్ వేర్ ఉద్యోగి అయినా సంగం నాగరాజు పాఠశాల విద్యార్థుల కోసం లైబ్రరీ ఏర్పాటులో భాగంగా బీరువాను, వివిధ కథల, జనరల్ నాలెడ్జి , ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకాలు, మ్యాపులు, ఛారట్స్ అందించటం జరిగింది. చదువుల్లో ప్రతిభ కనపర్చిన పిల్లలకు ప్రశంసా పత్రాలు, మొమెంటోలు అందజేశారు. పిల్లలకు స్నాక్స్ అందించి వారితో సరదాగా గడిపారు. సంగం నాగరాజు ని పాఠశాల ఉపాధ్యాయులు రవి బాలాజీ గారు శాలువాతో సత్కరించి ధన్యవాదములు తెలియ చేసారు. ఈ సందర్భంగా సంగం నాగరాజు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బడి బాట పట్టాలని, చదువు ఒక్కటే పేదవాడి ఆయుధం అని, తన జీవితం లో ఎన్నో కష్టాలు ఎదురైనా, చదువుని నమ్ముకొని ముందుకు సాగాను అని, చదువే నన్ను ఈ రోజు ఉన్నత స్థానాలో నిలిపింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ వహీద్, షేక్ సాదిక్, దడిగేల మల్లికార్జున్, పర్వతాల కుమార్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు

### ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ రవి కుమార్



మంగపేట, ఏప్రిల్ 6, సూర్య(మేజర్ న్యూస్):మండలంలోని పొదుమురులో గల మసీదులో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్టు ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ ఐ గోదరి రవి కుమార్ హాజరై ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్, గౌరవ సలహాదారులు సయ్యద్ బాబా, కార్యదర్శి బండపల్లి రవి, ప్రచార కార్యదర్శి మహమ్మద్ ఇంతియాజ్, గగ్గూరి మహేష్, కార్యవర్గ సభ్యులు ఖాలీద్, అఫ్రోజ్ ముజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు

### జెండా ఆవిష్కరణ టిఫిన్ బైటక్



మల్హార్ రావు, ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రమైన తాడిచర్లలో శనివారం బిజెపి పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులతో టిఫిన్ బైటక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన బిజెపి పార్టీ నేడు అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మంథని కన్వీనర్ మోహన్ రావ్ బిజెపి పార్టీ నాయకులు పేరాల రాజేశ్వర్ రావు, బూత్ అధ్యక్షులు రాగం విజయ్ కుమార్, బండి శ్రీనివాస్, అంగజాల సంజీవ్, తోకల గణేష్, మల్లెవేణి రమేష్, గాదనవేన రాజయ్య, కోట నవీన్, జొన్నల శేరాలు, సమ్మయ్య, చందు, సాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### చెన్నారావుపేట సొసైటీ సీఈఓ చిట్టె రవి

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చెన్నారావుపేట సొసైటీ సీఈఓ చిట్టె రవి అన్నారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పాత సొసైటీ ఆవరణలో, పాపయ్య పేట, ఎల్లాయగూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతుల వరి ధాన్యానికి మద్దతు ధరను కల్పిస్తుందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, చెన్నారావుపేట గ్రామ మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, సొసైటీ డైరెక్టర్లు జంగిలి రాజు, మహమ్మద్ బషీర్, బానోతు పూల్ శంకర్, మజ్జిగ రాంబాబు, మంచాల సరిత వెంకటేశ్వర్లు, జున్నుతుల మహేందర్ రెడ్డి, సొసైటీ సిబ్బంది సాదు కట్టారెడ్డి, మహమ్మద్ సలీం, గొట్టె ప్రవీణ్, మంచాల శ్రీనివాస్, కొలగాని రాఘవులు, మాసాడి రమేష్, జాటోతు రాజు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో విస్తృతంగా ఓటరు నమోదు

## ఓటరు అవగాహన కార్యక్రమాలు

### స్వీప్ నోడల్ అధికారి, జినిగు మరియన్న






మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 06, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలు, తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు హక్కు నమోదు – ఓటు హక్కు వినియోగం, తెలంగాణా ఓటరు సంకల్ప పత్రము ప్రతిజ్ఞ, కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కాలేజీలు, హాస్టల్స్, కాలనీలు, తదితర ప్రజలు అధికంగా ఉన్న ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే శనివారం మహబూబాబాద్ పట్టణంలోని తహశీల్దార్ కూడలి లో మహిళా స్వయం సహాయక సంఘాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో వ్యవసాయ విస్తరణ అధికారుల సమావేశంలో తెలంగాణ ఓటరు సంకల్ప పత్రం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించామని సమావేశంలో పాల్గొన్న వారందరితో నా భవిష్యత్తు మన దేశ బలమైన ప్రజాస్వామ్యంతో ముడిపడి ఉంది. అందుకే రాబోయే పార్లమెంటు ఎన్నికలు 2024లో ఎటువంటి భయము, పక్షపాతము లేకుండా మరియు కులం, మతం ప్రాంతం , భాష ఇతర ప్రలోభాలకు లొంగకుండా నేను తప్పకుండా ఓటు వేస్తానని ఈ సంకల్పాన్ని తప్పక నిలబెట్టుకుంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను₹ అని ప్రతిజ్ఞ చేశారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును పక్కాగా వినియోగించు కోవాలని స్వీప్ నోడల్ అధికారి మరియన్న కోరారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై మేనేజర్ కృష్ణవేణి, డిఎస్ఓ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ అ్వత్ కుమార్ సింగ్

కురవి ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ (సూర్య):వేసవిని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అ్వత్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం మహబూబాబాద్ పట్టణంతో పాటు, కురవి మండల పరిధిలోని బలపాల, గాజతండాలల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్, అంగన్వాడి కేంద్రాలు, సఖీ కేంద్రం, బాల సదనంలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బలపాలలోజిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడి సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి హైస్కూల్లో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు త్రాగునీరు, మరుగుదొడ్లు, క్లాస్ రూమ్ ల సుందరీకరణ (చదువు) గురించి ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని ఐదు హెల్త్ సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్లు, వివరాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతిని, అడిగి తెలుసుకున్నారు, వేసవికాలం దృశ్య ప్రతి సబ్ సెంటర్ల ద్వారా క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తల వద్ద (ఓఆర్ఎస్) ప్యాకెట్లు కావలసిన





మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.త్రాగునీరు సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ఏర్పాటు చేయాలని ఇప్పటికే రూపొందించిన త్రాగునీరు యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంగన్వాడి కేంద్రాలలో గర్భిణిలు, బాలింతలు, పిల్లలకు అందిస్తున్న బలవర్ధకమైన ఆహారం గుడ్లు, పాలు, నూనె, బాలామృతం, పప్పులు సమయానికి అందించాలన్నారు.

### మానుకోట పట్టణంలో....

మహబూబాబాద్ పట్టణంలోని బాలసదనం, సఖి కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను, పరిసరాలను పరిశీలించారు.నిరాధారణకు గురైన తల్లిదండ్రులు లేని పిల్లలకు స్వేచ్ఛాయుత వాతావరణంలో చదువుకునేందుకు వారి సంరక్షణ చూసుకునే విధంగా కేంద్రాలు పనిచేయాలని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలని వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట కురవి తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, వసతి గృహాల నిర్వాహకులు డి.లక్ష్మి, సుగుణ మనీషా కళ్యాణి తదితరులు ఉన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సమావేశము

## చెన్నారావుపేట ఎంపీడీవో గోవిందరావు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, విద్యాశాఖల ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో కలెక్టర్ ఆదేశానుసారం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది. శనివారం మండల సమైక్య అధ్యక్షురాలు కర్దూరి హైమ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో గోవిందరావు పాల్గొని మాట్లాడారు. ఈ ఆదర్శ కమిటీల ద్వారా ప్రతి పాఠశాల ఆదర్శవంతమైన పనితీరుతో ముందు ఉండడంలో అధ్యాపక బృందం, మహిళా సంఘాలు, సమిష్టి కృషితో సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చా రు.ఇప్పటివరకు మండలంలో 52 కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, అన్నింటికి బ్యాంకులో ఖాతాలు ఓపెన్ చేయాల్సిందిగా ఈ స్కూళ్లలో ప్రాధాన్యతను అనుసరించి పనులను కమిటీల ద్వారా గుర్తించి ఫోటోను పంపించాల్సిందిగా తెలియజేశారు. గతంలో మాదిరిగా నిధుల వినియోగంలో చేపడుతున్న పద్ధతులన్ని పాటిస్తూనే స్కూల్ కమిటీల యొక్క పూర్తి అభిప్రాయాలకు లోబడి, ఖర్చులను తగ్గిస్తూ పూర్తి పారదర్శకతతో మెరుగైన సౌకర్యాలను స్పష్టమైన నిధుల వినియోగంపై దృష్టి సారించాలని ఈ దిశలో అందరూ సమిష్టిగా పని చేయాల్సిందిగా తెలిపారు. కమిటీలు పూర్తి బాధ్యతగా పనిచేయాలని, సమిష్టిగా జవాబుదారి తనం పారదర్శకత్వం, నాణ్యమైన విధంగా పనులు పూర్తి చేస్తూ సోషల్ అవిటి నిర్వహణలో ఎటువంటి రిమార్కులు రాకుండా మొదటి నుండి జాగ్రత్త




పడాలని తెలిపారు.స్కూల్ కమిటీలలో మహిళా సంఘాల పాత్రలో ముఖ్యమైన ఉద్దేశం ఒక కుటుంబంలో తల్లి ఏ విధంగా ఖర్చులు పెడుతుందో, తన పిల్లల యొక్క శ్రేయస్సు కోసం ఏ విధంగా ఆలోచిస్తుందో, పాఠశాల భవిష్యత్తు కోసం ఉన్న వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి, ఉన్న వనరులతో అద్భుత అవకాశాలు అందించడానికి ఒక తల్లిపాత్రను కమిటీ చైర్మన్ పోషించాలని తెలిపారు.ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారిని రత్నమాల, డిఈ రాజశేఖర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, మండల నోడల్ ఆఫీసర్ బైరి సరిత, ఏఈ నరేష్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కమిటీ చైర్మన్లు స్వప్న, పాపమ్మ, జయ, ప్రభాకర్ రవీందర్, ఎండి అబ్దుల్ సలీం, భద్రయ్య, జ్యోతి, సుజాత, రమ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సత్తయ్య మంజుల, సుజాత, శ్రీలత, రజిత, ఉమ,పాల్గొన్నారు.



# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పరకాల ,ఏప్రిల్ 6, సూర్య న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి నాయకులతో కలిసి పార్టీ జెండాను అవిష్కరించారు. ఈ సమావేశంలో భూత్ అధ్యక్షులు, పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళిప్రసాద్ రావు మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో 400 పైచిలుకు ఎంపీ అభ్యర్థులు గెలుస్తారని అందులో వరంగల్ ఎంపీ స్థానాన్ని మొదటి స్థానంలో గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం టిఫిన్ బైటెక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, ఎర్రం రామన్న, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, ఉపాధ్యక్షులు సంగ పురుషోత్తం, మిడిదొడ్డి నరేష్, మహిళ మోర్చా అధ్యక్షులు వెలిశెట్టి శారద, కోశాధికారి మంతెన సంతోష్, దంచనాల సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు, పిట్ట కిషోర్, సంగ నరేష్, సాదు ప్రణయ్, దామ సతీష్, లక్క సతీష్, నాయకులు ఆకుల శ్రీదర్, సారంగం నరేష్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలియపరచాలి

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 06, మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ పిలుపుమేరకు శనివారం మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బూతు స్థాయిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే ప్రతి బూతు లో 50 శాతం ఓట్లే లక్ష్యంగా బూత్ కమిటీ పని చేయాలని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం బూతు నాయకులు అందరు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రి చేయడానికి ప్రజలందరూ కంకణ బద్ధులై ఉన్నారని తెలియజేశారు ప్రతి గడపగడపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం తీసుకువచ్చిన అనేక పథకాలను వివరించి భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి ఓటు వెయ్యమని అడగాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కన్వీనర్ మూసుకు శ్రీనివాస్



రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయినపల్లి లక్ష్మణరావు, జిల్లా అధికార ప్రతినిధి ధార హిందూ భారతి, బిజెపి సీనియర్ నాయకులు క్యాజువల్ శ్యాంసుందర్ శర్మ, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, చిట్టి మల్ల శ్రీను, బానోతు శ్రీను నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్, సయ్యద్ రేష్మ, అసెంబ్లీ కన్వీనర్ వేముల కొమ్మాల్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రాగుల రాజేష్, పార్లమెంట్ విస్తారక్ మంద రాజేష్, మానుకోట రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నెల్లూరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లాల తాగునీటి ప్రత్యేక అధికారి ,**
**అగ్రికల్చర్ డైరెక్టర్ డాక్టర్ బి. గోపి**

**తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం**
**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**గ్రామ పంచా యతీల వారీగా కార్యచరణ ప్రణాళికతో**
**తాగు నీటి సరఫరాకు అని చర్యలు చేపట్టాం**
**వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 06, మేజర్ న్యూస్ : వేసవి కాలం దృష్ట్యా తాగునీటి సరఫరాలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని అందుకు కార్యచరణ ప్రణాళిక ను సిద్ధం చేసుకొని దాని ప్రకారం జిల్లాల్లో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు , వరంగల్ ఉమ్మడి జిల్లాకు తాగు నీటి సరఫరా ప్రత్యేకాధికారి డాక్టర్ బ . గోపి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాల్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో తాగు నీటి సరఫరాపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపి మాట్లాడుతూ గ్రామాలు , అవాసాలకు తాగు నీటి సరఫరాలో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా తాగునీటి సరఫరా జరగాలన్నారు. బోర్లు, చేతి పంపులు, బావుల ద్వారా తాగునీరు ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు తాగు నీటి సరఫ రాలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. వేసవి కాలం దృష్ట్యా తాగునీటి సరఫరాలో ఎలాంటిఇబ్బందులు తలెత్తిన వాటిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచిం చారు. బోర్లు , చేతి పంపులు , పైపులైన్ల మరమ్మతులతో పాటు కొత్తవి కూడా చేపట్టాలని , అవసరమైన చోట వ్యవసాయ బావుల ద్వారా తాగు నీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తక్కువగా వర్షపాతం నమోదైయిందని దీని వల్ల భూగర్భ జలాలు అడుగంటాయని తెలిపారు. అయినప్పటికి ప్రజలకు తాగునీరు అందే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండలాలకు నియమితులలైన ప్రత్యేక అధికారులు ప్రతి రోజు తాగునీటి సరఫరా , నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షను నిర్వహించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం: కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ జిల్లాలో తాగునీటి సమస్య లు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బోర్లు, చేతి పంపులు , అవసరమైన చోట వ్యవసాయ బావుల ద్వారా తాగునీటి ని అందిస్తున్నట్లు తెలిపారు.

## 13 మండలాల్లో తాగునీటి సరఫరాకు: కలెక్టర్ ప్రావీణ్య

జిల్లాలోని 13 మండలాల్లో తాగునీటి సరఫరా కు గ్రామ పంచాయతీల వారిగా కార్యచరణ ప్రణాళికతో తాగునీటి సరఫరా కు అన్ని చర్యలు చేపట్టినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో వ్యవసాయ బావుల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఒక కోటి రూపాయల నిధులతో పద మూడు వందల చేతి పంపులు, బోర్ వెల్స్, పైపులైన్లు తదితర మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.






## ధర్మసాగర్ నుండి : కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

ధర్మసాగర్ నుండి మూడు ఫిల్టర్ బెడ్ల ద్వారా వరంగల్ మహానగరంలోని 66 డివిజన్లకు తాగునీటి సరఫరా జరుగుతుందన్నారు. ఏజెన్సీ ద్వారా ఎప్పటికప్పుడు లీకేజీలు, మరమ్మతు పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటర్ ట్యాంకర్ల ద్వారా నగరంలో తాగునీటి సరఫరాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి సరఫరాకు సంబంధించి సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించినట్లు తెలిపారు. పైపు లైన్ల మరమ్మతులు చేపడుతున్న ట్లుపేర్కొన్నారు.అనంతరం హనుమకొండ జిల్లాలో తాగునీటి సరఫరా నిర్వహణకు తీసుకుంటున్న చర్యల గురించిన వివరాలను హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గప్తా వి వరించారు. సమావేశంలో వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జడ్పి సీఈఓ విద్యాలత, డిఆర్డిఓ నాగ పద్మజ, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, గ్రామీణ నీటి సరఫరా, మున్సిపల్ కార్పొరేషన్ హనుమకొండ, వరంగల్ జిల్లాలలోని వివిధ మండలాల ప్రత్యే క అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎండ తీవ్రతకు అనుగుణంగా పని వేళలు మార్చుకోవాలి

**వడదెబ్బ, ఇతర ఆరోగ్య సమస్యలపై**
**ప్రజల్లో అవగాహన కల్పించాలి**
**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 06, మేజర్ న్యూస్: ప్రజలు ఎండ తీవ్రతకు అనుగుణంగా తమ యొక్క పని వేళలు మార్చుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం వడదె బ్బ లక్షణాలను తీసుకోవలసిన జాగ్రత్త లకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీవ్ర మైన ఎండ వల్ల ఎదురయ్యే వడదెబ్బ, ఇతర ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పిం చాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశలు తమ పరిధిలో అవగాహన కార్యక్రమాలు కల్పిం చాలన్నారు. వీలైనంత వరకు మధ్యాహ్నం పూట విశ్రాంతి తీసుకోవాలని,తమ వెంట తాగునీరు తీసుకొని వెళ్లాలని తెలిపారు. ముఖ్యంగా వృద్దులు, చిన్న పిల్లలు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డిఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు, డిఐఓ డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్ , డెమో వి. అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మడికొండ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

పరకాల, సూర్య న్యూస్: పరకాల మున్సిపల్ ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసపు చివరి శుక్రవారం రోజున జామా మసీదులో ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ





సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ దివ్య ఖురాన్ అవతరించిన మాసము రంజాన్ మాసమని, ఉపవాసానికి ఉపకారానికి అనువైన ఉత్తమ మాసం రంజాన్ మాసమన్నారు. భక్తి శ్రద్దలతో ప్రతి రోజు అచరించే రోజు ఫలితము సమస్త మానవాళి సంతోషంగా గడిపే రోజు కావాలని కోరారు. కార్యక్రమంలో ముస్లీం గురువులు, పెద్దలు, యువకులు తదితరులుపాల్గొన్నారు.



# నిట్‌లో గ్రాండ్‌గా వసంతోత్సవ వేడుకలు



